# మాస్టర్ ఇ.కె.

జ్ఞానము, వైద్యము, ప్రేమలతో జీవితాలలో స్ఫూర్తి నింపిన యోగి



# ముందుమాట

బొమ్మలకి, రంగులకి, కథలకి, పుస్తకాలకి బాల్యంతో ఒక విడదీయలేని సంబంధం ఉంటుంది. అప్పుడే వికసిస్తున్న మనసులకి ఆలోచనలను, ఊహలను, కలలను, సృజనాత్మకతను పరిచయం చేస్తాయి. నీతికథలు, చారిత్రక కథలు, విలువలని అందించే కథలు, వ్యక్తిత్వాన్ని పెంపొందించే కథలు, రామాయణ, భారత, పురాణాల కథలు వారి జీవితాలపై చెరగని ముద్ర వేస్తాయి.

చందమామ, అమర చిత్ర కథ పుస్తకాలు మొదలైనవి కొన్ని తరాలుగా పిల్లలను చైతన్యపరుస్తూ ఆకట్టుకుంటూ ఉన్నాయి.

అదే కోవలో పిల్లలకు మాస్టర్ సి.వి.వి., మాస్టర్ ఎం.ఎన్. మాస్టర్ ఇ.కె. వంటి మహాత్ముల జీవితాలను కథల పుస్తకం రూపంలో పరిచయం చేయడానికి ఒక వినయపూర్వకమైన ప్రయత్నం చేస్తున్నాము. వారి జీవిత సంఘటనలను వివరించడంగా మాత్రమే కాక, వారి బోధనలలో ఆచరణ సులభమైన చిన్ని చిన్ని విషయాలను జోడించి వారి దివ్య జీవితం మనకు ఏ రకంగా అనుసరణీయమో తెలియజెప్పటం ధ్యేయంగా జీవితకథలు రూపొందించబడ్డాయి.

ఈ జీవిత చరిత్రను పిల్లలు సులభంగా అర్థం చేసుకునేలా తయారు చేయడంలో సృజనాత్మక స్వేచ్ఛ తీసుకోబడింది. మా ఈ ప్రయత్నం పిల్లల అవగాహనకు ఎంతో దోహదపడగలదని విశ్వసిస్తున్నాము.

ఈ పుస్తకాన్ని సిద్ధం చేయడంలో విషయ సేకరణ, ప్రూఫ్ రీడింగ్, అనువాదము, ధన సహాయములతో సహకరించిన సోదర బృందమునకు మా కృతజ్ఞతలు.

**డాక్టర్ కె. పార్వతీకుమార్ గారి రచనలు, ప్రవచనాల ఆధారంగా ఈ పుస్తకాన్ని సంకలనం చేశాము.**

విషయ సేకరణకై పరిశీలించిన ఇతర గ్రంథములు:
1. మాస్టర్ సి.వి.వి. - రచన: మాస్టర్ ఇ.కె.
2. ప్రాక్పశ్చిమములు - రచన: మాస్టర్ ఇ.కె.
3. ప్రేమ లేఖలు - రచన: మాస్టర్ ఇ.కె.
4. మాస్టర్ ఇ.కె. జీవిత చరిత్ర - రచన: శ్రీ సి.హెచ్. సత్యదేవ్
5. అనంతపుత్రుని అనంత వైభవం - రచన: శ్రీ యు.వి.ఏ.ఎన్. రాజు

**చిత్రకారుడు**
ఆర్టిస్ట్ వాసు చెన్నుపల్లి

**విలువ**
అమూల్యం

**ప్రచురణ**
ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ - గ్లోబల్, స్విట్జర్లాండ్.

**సర్వహక్కులు**
© 2025, ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ - గ్లోబల్, స్విట్జర్లాండ్..


ఈ ఎలక్ట్రానిక్ పుస్తకం https://worldteachertrust.org/en/web/publications లో ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది.

**నోట్:**
కళాకారుడు కీ.శే. కరుణాకర్ గారికి నివాళిగా వారు వేసిన చిత్రాన్ని యథాతథం గా 1వ పేజీ 3వ ఫ్రేముగా పుస్తకం లో పొందుపరిచాము.


అనేకమంది సత్యాన్వేషకులు, అనుచరులు ప్రేమతో మాస్టర్ ఇ.కె.గా గా పిలుచుకునే శ్రీ కృష్ణమాచార్య గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, బాపట్లలో 1926 ఆగస్టు 11న శ్రీ ఎక్కిరాల అనంతాచార్య, శ్రీమతి బుచ్చమ్మ గార్లకు జన్మించారు. శ్రీ అనంతాచార్యుల వారు వేద వేదాంగములు, ఆయుర్వేదము పారమెఱిగిన ఋషి. వారు శ్రీ కృష్ణ భక్తులు. వారి నలుగురి సంతానం లో పెద్దవారు కృష్ణమాచార్య.




పిల్లలను పాఠశాలకు పంపకుండ, వారి తండ్రి ఇంటివద్దే విద్యాబోధన చేశారు. బాల్యంలోనే పాఠ్యగ్రంథములతో పాటు ఆంగ్లము, సంస్కృతం కూడా అధ్యయనం చేయించారు.



వారి తండ్రి గారి నుండీ వేదాలు, ఉపనిషత్తులతో పాటు సనాతన ధర్మానికి సంబంధించిన సమస్త విజ్ఞానం పొందారు.



కృష్ణమాచార్యకు ఏడేళ్ళ వయసులో ఉన్నప్పుడు ఒకనాడు బ్రహ్మ సమాజం వారు డా. అనంతాచార్యను సందర్శించటానికి విచ్చేశారు.




చర్చల తరువాత వారికి గ్రామాన్ని చూపించమని తండ్రి ఆదేశించగా కృష్ణమాచార్య గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశాలనూ చూపుతూ సమీపంలోని ఆలయానికి వారిని ఆహ్వానించారు.




విగ్రహారాధనకు వ్యతిరేకులవడం చేత వారు గుడిలోనికి రానన్నారు.




అంతటి మహాసాధకులూ ఆ బాలుని సమాధానం విని అవాక్కైపోయారు.



ఇంటికి తిరిగి వచ్చాక వారు అనంతాచార్యులతో




తన పదమూడవ యేట తల్లిని కోల్పోయిన కృష్ణమాచార్య తన ముగ్గురు తమ్ముళ్ల బాగోగులు చూసుకోవటంలో తల్లి పాత్రను పోషించారు.




శ్రీ అనంతాచార్యులు ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు. కృష్ణమాచార్య తన తండ్రి నుండి ఆయుర్వేదము, వైద్యసేవ చేయటం నేర్చుకున్నారు.



అప్పట్లో విశ్వనాథ సత్యనారాయణ గారని ఒక మహాకవి ఉండేవారు. కృష్ణమాచార్య ఋతువులపై వ్రాసిన కవిత్వం వారికి చూపగా




కృష్ణమాచార్య తన ఏడవ ఏట నుండి గాయత్రి మంత్రంతో గాఢమైన బంధాన్ని కలిగి ఉన్నారు. వేదమాతగా తరచు పిలువబడే గాయత్రి దేవి కృష్ణమాచార్యకు తల్లి, స్నేహితురాలు, గురువు, మార్గదర్శి కూడా.



విశ్వవిద్యాలయం చేరేనాటికి వారి గాయత్రీ ఉపాసన ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఆ రోజుల్లో శాంతి ఆశ్రమానికి వెళ్లి శుక్రవారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు రావి చెట్టు క్రింద కూర్చొని ప్రశాంతంగా గాయత్రి జపం చేసేవారు.



విశ్వవిద్యాలయం రోజుల్లో కృష్ణమాచార్య తన పాఠ్యాంశాలతో పాటు తంత్రము, మంత్రము, జ్యోతిష్యశాస్త్రం, గుప్తవిద్యకు సంబంధించిన పుస్తకాలను చదవడం కోసం గ్రంథాలయంలో ఎక్కువ సమయం గడిపేవారు.



కృష్ణమాచార్య అతి చిన్న వయసులోనే అద్భుతమైన కవిత్వప్రతిభను ప్రదర్శించారు. అప్పటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ సర్. సి.ఆర్. రెడ్డి కృష్ణమాచార్య కవిత్వాన్ని అభినందిస్తూ:





కృష్ణమాచార్య తన 21వ సంవత్సరంలోనే విశ్వవిద్యాలయపు పోస్ట్-గ్రాడ్యుయేట్ పరీక్షలలో అద్భుతమైన విజయంతో ఉత్తీర్ణులయ్యారు.




శ్రీ అప్పమ్మ గారిని వివాహం చేసుకుని గుంటూరులోని ఒక కళాశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా ఉద్యోగం ప్రారంభించి ఒక ఇల్లు అద్దెకు తీసుకుని అందులో పూజామందిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు.




గాయత్రీ దేవి పటాన్ని కొనుగోలు చేసి పూజామందిరంలో పెట్టి ధ్యానం ప్రారంభించారు. ఒక నెల తర్వాత ఆయన కనులు మూసికొని ధ్యానం చేసేటప్పుడు ఒక వింత దృశ్యం చూడడం ప్రారంభించారు. పట్టుపంచె కట్టుకుని వీరాసనంలో కూర్చుని ఉన్న వ్యక్తి యొక్క శరీరం నడుము నుండి క్రింది భాగం కనబడసాగింది.




ధ్యానం జరుగుతున్నంత సేపు ఆ దృశ్యం స్థిరంగా కొనసాగి రోజురోజుకు స్పష్ట పడసాగింది. కొన్ని రోజుల్లో, క్రింది భాగం ఒక బలమైన, స్థిరమైన వ్యక్తి దేహం; పైభాగం గాయత్రీ మాత యొక్క రూపంగా కనిపించసాగింది.



పై భాగం క్రమక్రమంగా వెల్లడి కాగా, అయస్కాంతశక్తితో, శాంత గంభీర వదనంతో, ఆనందకరమైన రూపమున్న ముఖం స్పష్టంగా కనిపించింది.




ఈ క్రొత్త వ్యక్తిని ఎక్కడో చూచినట్లు గుర్తున్నది కానీ వారెవరో కృష్ణమాచార్య గుర్తించలేకపోయారు. మౌనంగా తన ధ్యానంలో ప్రవేశించి, మనస్సులో హాయిగా స్థిరపడినట్లు మాత్రం తెలుసుకున్నారు.



కొన్ని రోజుల తర్వాత కృష్ణమాచార్య గూడవల్లిలో * శ్రీ రాజగోపాలరావు గారిని సందర్శించినప్పుడు సాయంత్రం 6 గం. సమయంలో "మీకభ్యంతరం లేకపోతే మీరూ మాతో ప్రార్థనలో పాల్గొనవచ్చు" అని కృష్ణమాచార్యతో అన్నారు.




ప్రార్థనామందిరంలో ఉన్న చిత్రపటాన్ని చూడగానే కృష్ణమాచార్య శరీరం ఝల్లుమన్నది. ఎందుకంటే, అది తన ధ్యానంలో తరచుగా కనిపించే వ్యక్తిదే.




కనులు మూసుకుని కూర్చోగా రాజగోపాలరావుగారు "నమస్కారం మాస్టర్ సి.వి.వి." అని ఉచ్చరించారు. అంతే. కృష్ణమాచార్య వెన్నెముక అంతటా చిత్రమైన సంచలనం కలిగింది. శరీరమంతా విద్యుత్ తరంగముల స్పర్శ కలిగింది. ఇలాంటి అనుభవమే 16 సంవత్సరాల వయస్సులో తెనాలిలో ఒక సమావేశానికి హాజరైనప్పుడు ఒకసారి కలిగిందని గుర్తుకు వచ్చింది. అలానే 5 ఏళ్ళ వయసులో బాపట్లలో తన తండ్రి చేతిలో ఒక పుస్తకాన్ని చూసినప్పుడు మరొకసారి జరిగినట్లు కూడా గుర్తొచ్చింది. 1947లో కార్తీక పౌర్ణమినాడు కలిగినట్లు కూడా జ్ఞప్తికి వచ్చింది. ప్రేయరు నుండి లేచేసరికి శరీరం అంతా తేలికై, మనస్సు ప్రసన్నమై, నిర్మలమై తన ప్రయత్నం ఏమీ లేని ప్రశాంత స్థితి చిక్కినది. హాయిగా అనిపించింది. వివిధ సందర్భాల్లో జరిగిన సంఘటనలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని గమనించారు. సి.వి.వి. గారి యోగమార్గం వివరాలను రాజగోపాలరావు గారిని అడిగి తెలుసుకున్నారు.





* గూడవల్లి, తెనాలి, బాపట్ల భారతదేశం లో ఆంధ్ర రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలోని గ్రామాలు.


మాస్టర్ సి.వి.వి. గారి గురించి తెలుసుకున్నప్పటి నుండి మాస్టర్ గారు ఆయనకు దర్శనంలో కనిపించి సంభాషించడం ప్రారంభించారు.





దివ్యప్రణాళికలో (1) భాగంగా, శ్రీ కృష్ణమాచార్యను గుంటూరులోని దివ్యజ్ఞాన సమాజం వారు మహాభారతం పై ప్రసంగించమని ఆహ్వానించారు.




గ్రంథాలయంలో మేడమ్ హెచ్.పి. బ్లావెట్స్కీ రాసిన "ది సీక్రెట్ డాక్ట్రిన్"(2) పుస్తకం శ్రీ కృష్ణమాచార్య దృష్టిని ఆకర్షించింది. విజ్ఞానం, ధర్మం, తత్త్వశాస్త్రాల సమ్మేళనమైన ఈ గుప్తవిద్య పుస్తకం తన తండ్రిగారు చదివినట్లుగా కూడా లీలగా గుర్తు.





ఆ పుస్తకాన్ని తీసుకుని నేరుగా చదవడం ప్రారంభించగా పుస్తకంలో వాడిన అనేక సాంకేతిక పదాలు అర్థం కాక కొంత కష్టంగా అనిపించింది. అందువల్ల, రాత్రి ఒంటిగంటకు ఆ పుస్తకాన్ని పక్కన పెట్టి, కాఫీ తాగడానికి బయటకు వచ్చారు.





*(1) మనిషికి అర్థం అయ్యేదానికన్న గొప్ప ప్రయోజనం జీవితానికి ఉంది. మానవాళి మొత్తాన్ని అటువంటి ఉన్నత లక్ష్యం వైపు నడిపించడమే "దివ్యప్రణాళిక". దానిని గుర్తించి ఆచరించినవారు పరమగురువులు, వారి అనుయాయులు.*

*(2) మనకి కనిపించే భౌతిక ప్రపంచం పైన ఉండే పొర మాత్రమే. దీనికి మించి మన కంటికి కనిపించని సూక్ష్మమైన పొరలు లేదా లోకాలు ఉన్నాయి. అలాగే మనకి భౌతిక శరీరంతో పాటు సూక్ష్మ శరీరాలు ఉన్నాయి. ఈ లోకాల, శరీరాల వివరాలూ, వాటి మధ్య సంబంధమూ, అవి యుగాలలో క్రమంగా ఎలా పరిణామం చెందాయి, వాటి భవిష్యత్ పరిణామం ఏమిటి అన్న విషయాలకి సంబంధించినదే దివ్యజ్ఞానం.*

కాఫీ త్రాగి ఇంటికి తిరిగి వెళుతుండగా పొడవాటి నెరిసిన జుట్టు, గడ్డంతో ఉన్న ఒక వృద్ధుడు ఎదురుపడి ఆంగ్లంలో ఇలా అడిగారు:





అంత మంచి బట్టలు కట్టుకోకపోయినా ఆ వ్యక్తి ధారాళంగా ఆంగ్లంలో మాట్లాడటం శ్రీ కృష్ణమాచార్యకు ఆశ్చర్యం కలిగించింది. అకస్మాత్తుగా ఆ వ్యక్తి ఇలా అడిగారు:




అది వినగానే శ్రీ కృష్ణమాచార్య ఆశ్చర్యపోయారు. తాను సీక్రెట్ డాక్ట్రిన్ చదువుతున్నాడని ఇతనికి ఎలా తెలిసింది అని. ఇంతలో ఆ వ్యక్తి మళ్ళీ అడిగారు:





భోజనం ముగించుకుని హోటల్ నుంచి బయటకు వచ్చి రోడ్డుపై నడుస్తుంటే ఆ వ్యక్తి ఇలా అన్నారు.





ఆ విచిత్ర వ్యక్తి మళ్లీ పునరుద్ఘాటిస్తూ, ఆదేశంలా "సీక్రెట్ డాక్ట్రిన్ చదివేముందు భగవద్గీతను చదువు" అన్నారు. దానిని ఆజ్ఞగా స్వీకరించి, శ్రీ కృష్ణమాచార్య భగవద్గీతను మరోసారి ఎలాంటి అంతరాయం లేకుండా ఆసాంతం చదివారు.

భగవద్గీతను చదువుతూ ఉండగా, కలియుగానికి సంబంధించి శ్రీకృష్ణుని ప్రణాళిక ఎలా నిర్వర్తింపబడుతున్నదో మహత్తరమైన దివ్యదర్శనంగా శ్రీ కృష్ణమాచార్యకు గోచరించింది. ఈ అనుభవంతో వారు ఉప్పొంగిపోయారు! మరుసటి రోజు మళ్లీ ఆ విచిత్రవ్యక్తిని కలవాలనే కోర్కెతో కృష్ణమాచార్య అర్ధరాత్రి సమయంలో అదే హోటల్ కి వెళ్లి చూశారు. కాఫీ త్రాగి రోడ్డుపై అటు ఇటు చూశారు కానీ, ఆ వ్యక్తి జాడ మాత్రం ఎక్కడా కనిపించలేదు.






ఆ పుస్తకాన్ని చదవడం మొదలుపెట్టిన క్షణం నుంచి, శ్రీ కృష్ణమాచార్యకు పెద్దలగు నూతన వ్యక్తులు పరిచయమై పుస్తకంలోని విషయాలను వివరిస్తూ, అనుభవ పూర్వకముగా వాటిని అర్థం చేసుకునేట్లు దారి చూపించారు.


ఆ పుస్తకంలో వ్యక్తమైన దివ్యప్రణాళిక దర్శనమీయగా అందులో తన పాత్ర ఏమిటో శ్రీ కృష్ణమాచార్య గ్రహించగలిగారు. అంతే కాక, పరమగురు పరంపర, వారి కార్యప్రణాళిక, భూమిపై జీవుల అభివృద్ధితో వారి సంబంధం, మేడమ్ హెచ్.పీ. బ్లావెట్స్కీకి, మాస్టరు సి.వి.వి. గారికి ఉన్న అవినాభావ సంబంధమూ అవగాహన అయినాయి. జగద్గురువు మైత్రేయులు, మరువు, దేవాపి, సెరాపిస్, జీసస్ మొదలైన పరమగురువులు ఈ పరంపరలోనివారు. వీరు మానవజాతి భవిష్యత్‌ను నడిపిస్తూ మార్గదర్శనం చేస్తున్న ఆధ్యాత్మిక శక్తులు.





** ఇంకా వివరములు తెలుసుకోవాలనుకునే వారు 'మిథిల' అనే గ్రంథమును చూడవచ్చును*


పుస్తకం చదివిన అనంతరం, ఆ వృద్ధుడు మరల దర్శనమిచ్చారు. ఈసారి ఆశ్చర్యకరంగా గోడలోంచి నడుచుకుంటూ ఇంట్లోనికి సేరుగా వచ్చేశారు. ప్రకాశవంతమైన వర్చస్సుతో కనిపించారు.








పరమగురువుల దివ్యప్రణాళికలో భాగం కావడానికి శ్రీ కృష్ణమాచార్య సుముఖతను వ్యక్తం చేశారు. ఈ పని కోసం అంతర్గత, బహిర్గత సంసిద్ధతకై 12 సంవత్సరాల సాధన అవసరమయ్యింది.





శ్రీ కృష్ణమాచార్యుల వారు 1953 నుండి 1965 వరకు ఈ నియమాన్ని పూర్తి నిశ్శబ్దంగా, గోప్యంగా స్వీకరించారు. ఆయన ప్రతి రోజు ప్రార్థనలు చేస్తూ, ఉదయాన పూజలు నిర్వహిస్తూ, సాయంత్రం రామాయణం, మహాభారతం, భగవద్గీతల పై ప్రసంగిస్తూ ఉండేవారు. ఉదయాన ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహిస్తూ, రాత్రి సమయంలో గోప్యమైన ఉపదేశాలను అందుకున్నారు. అందులో ఆధ్యాత్మిక జ్యోతిష్యం, ఆధ్యాత్మిక మనస్తత్వశాస్త్రం, శబ్దం, రంగు, సంఖ్య, చిహ్నములు, ఆకృతులు, మొదలైన అంశాలు ఉన్నాయి. ఇదే సమయంలో, మాస్టర్ సి.వి.వి. యోగమార్గంలో "చిన్న మాస్టర్" గా ప్రసిద్ధి చెందిన మాస్టర్ ఎమ్.ఎన్.గారు శ్రీ కృష్ణమాచార్యులకు ధ్యానములో మార్గనిర్దేశం చేయడం ప్రారంభించారు.






వారిని క్రతువిద్యా సంప్రదాయం లోనికి కూడా తీసుకున్నారు. వారికి అందుతున్న తీవ్రమైన శిక్షణ, వారిలో విచ్చుకుంటున్న ఆధ్యాత్మిక కోణాలు కుటుంబంతో సహా చుట్టుపక్కల ఎవరికీ తెలియవు.


ఈ కాలంలోనే వారు ఇచ్చే ఉపన్యాసాలు, పూజాదికాలలో పాల్గొన్న వారు, జ్ఞానం కోసం కొందరు, జ్యోతిష్య విజ్ఞానం కోసం ఇంకొందరు, రోగ ఉపశమనం కోసం మరికొందరు, విద్యార్థులు ఇట్లా చాలా మంది ఔత్సాహికులు ఆయనను చేరారు. ఆయన వ్యక్తిత్వం అయస్కాంతమైనది. అందరూ వారి అపారమైన ప్రేమలో కరిగిపోతూ, మాస్టర్ సి.వి.వి. యోగాన్ని అనుసరించడం ప్రారంభించి ఆయనను మాస్టర్ ఇ.కె. అని ప్రేమగా పిలువనారంభించారు. ఇలాంటి కుటుంబాలు, అనుచరులతో, ఆయన 1962 జనవరి 11, 12, 13 తేదీలలో మొదటి బృందజీవనం అయిన గురుపూజా మహోత్సవాన్ని ప్రారంభించారు.




ఆ శిక్షణ రోజులలో, మాస్టర్ ఇ.కె. "మీవార" అనే జ్యోతిష్య మాస పత్రికను నిర్వహించేవారు. ఒక వ్యాసంలో, భవిష్యత్ గ్రహస్థితుల గూర్చి, వాటి ప్రాముఖ్యత గురించి రాశారు.

ఆ వ్యాసాన్ని బెల్జియం వాస్తవ్యుడైన శ్రీ అల్బర్ట్ శశి చదివారు. ఆయన దివ్యజ్ఞానమును, మేడమ్ బ్లావెట్స్కీ, మేడమ్ బెయిలీ రచనలు బాగా చదువుకున్న వారు.






ఆ వ్యాసం చదివి ప్రేరణ పొందిన శ్రీ శశి, మాస్టర్ ఇ.కె.ను నీలగిరి పర్వతాలలోని తమ ఆశ్రమానికి వచ్చి యోగప్రవచనాలు ఇవ్వమని కోరారు. మాస్టర్ ఇ.కె. అందుకు అంగీకరించి, ఒక నెల రోజుల పాటు తరగతులు నిర్వహించారు.




నీలగిరి పర్వతాలలో అగస్త్యాంశతో ఉన్న సిద్ధులొకరు హిమాలయాల గురుపరంపరతో పనిచేస్తున్నారని, ఆయన గురించిన సమాచారం తెలుసుకోవాలని శ్రీ శశి ఎంతో ఆసక్తితో ఉన్నారు.




మాస్టర్ సి.వి.వి. గారిని గూర్చి తెలిపి వారి ఫోటోను చూపించగా, శ్రీ శశి తన ధ్యానంలో కనిపించిన సిద్ధులు వారేనని గుర్తించారు. అటుపై మాస్టర్ సి.వి.వి. నుండి తాను అందుకుంటున్న జ్యోతిర్విద్యను, ఇతర బోధనలను మాస్టర్ ఇ.కె. చదివి వినిపించగా అంతటి లోతైన విజ్ఞానానికి శశి ఎంతో ముగ్ధులయ్యారు.



ఆ సంభాషణ మాస్టర్ ఇ.కె. గారి రచనా వ్యాసంగానికి నాంది పలికింది. మాస్టర్ ఇ.కె. గారి ద్వారా సమయ, ఆవశ్యకతలను అనుసరించి అనేక గ్రంథాలు వెలువడ్డాయి.




శ్రీ శశి, మాస్టర్ సి.వి.వి. చిత్రపటాన్ని తమ పూజామందిరమున కేంద్రస్థానం లో నిలిపి, ఫ్రాన్స్, బెల్జియంలలోని తన అనుయాయుల పూజా మందిరాలలో కూడా అటువంటి ఏర్పాటు చేశారు.



ఆనాటితో మాస్టర్ సి.వి.వి. ప్రార్థన పశ్చిమ దేశాలకు పరిచయమై ప్రాక్పశ్చిమ ఆధ్యాత్మిక సమన్వయానికి పునాది వేసింది.

ఈ శిక్షణ కాలంలోనే, మాస్టారు తీవ్రమైన సంక్షోభాన్ని కూడా ఎదుర్కొన్నారు. తన రెండవ కుమారుడు తీవ్రమైన అనారోగ్యంతో (మూర్ఛ) బాధపడుతూండగా అలోపతి, ఆయుర్వేదం వైద్యాలు ఎటువంటి ఉపశమనం ఇవ్వలేదు.




హోమియోపతి వైద్యుడైన తన స్నేహితుని సహాయంతో కుమారుని చికిత్స ప్రారంభించారు. ఆరోగ్యం క్రమంగా మెరుగు పడటంతో, మాస్టర్ గారికి హోమియోపతి వైద్యవిధానం పట్ల ఆసక్తి పెరిగి తెలుసుకోవాలనే కోరిక పుట్టింది.



హోమియోపతీ శాస్త్రాన్ని మెరుగుగా అర్థం చేసుకోవడానికి చేసిన ప్రయత్నంలో ఇంతకు ముందు వ్రాయబడని అనేక కొత్త విషయాలు కనుగొన్నారు. ఈ నూతన హోమియో అవగాహనతో తన కుమారునికి చికిత్స చేసి నయం చేయగలిగారు. కొద్దికాలంలోనే, స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా వారినుండీ హోమియో మందులు తీసుకోవడం ప్రారంభించారు. హోమియో వైద్యంతో ఆజన్మాంతమూ ఇతరులకు సేవ చేయవచ్చుననే సత్సంకల్పం మాస్టరుగారికి కలగటానికి ఈ సంఘటన ఒక ప్రేరణగా నిలిచింది.







ఈ సమాచారం ఆ నోటా, ఈ నోటా వ్యాపించడంతో, అన్ని ప్రాంతాల నుండి ప్రజలు ఆయన వైద్యం కోరసాగారు. రోగులుగా వచ్చిన వారు క్రమంగా ఆయన సహాయకులుగా మారారు. కొన్ని వేలమందికి వైద్య సేవను అందించారు.

నిగూఢమైన ఈ శిక్షణ పూర్తి అయిన తర్వాత ఆయన నివాసం గుంటూరు నుండి విశాఖపట్నానికి మారింది. తెలుగులో డాక్టరేట్ విద్యాభ్యాసం కోసం అన్నది ఒక వంకగా కనిపించినా ప్రత్యేకమైన ప్రయోజనాన్ని నెరవేర్చడానికి పరమగురువుల ఆదేశానుసారం జరిగింది అన్నది అంతర్గతమైన సత్యం.


విశాఖలో తన పనిని ప్రారంభించడానికి, ఆయన "ప్రాణాన్ని చక్కజేయడం, యోగాన్ని బోధించడం" అనే సిద్ధాంతాన్ని ఎంచుకున్నారు. బోధన, వైద్యం సాధనకు రెండు రెక్కలుగా తనను అనుసరించిన వారిని పరివర్తన దిశగా నడిపించారు. విద్యార్థులు, హోమియో మందులకై వారిని చేరిన వారు కూడా మాస్టర్ సి.వి.వి. యోగమార్గానికి, మాస్టర్ ఇ.కె. యొక్క నవీన బోధనలకు ఆకర్షితులయ్యారు.





సాధారణ సంభాషణ ద్వారా లోతైన సత్యాలను తెలియజేయగల సామర్థ్యం వారి ప్రత్యేకత . ఒక పిల్లవాడికైనా, తత్వవేత్తకైనా సులభంగా బోధించగల నైపుణ్యం వారి సొంతం. దినచర్యలో తాను నేర్చిన జ్ఞానాన్ని ఎలా అన్వయించుకోవాలో ఆచరణాత్మకమైన దారి చూపి గురువు అన్న పదానికి సరైన నిర్వచనంగా నిలిచారు.





* ఇంకా వివరములు తెలుసుకోవాలనుకునే వారు 'మిథిల' అనే గ్రంథమును చూడవచ్చును


ధ్యానం, స్వాధ్యాయము,
సేవల ద్వారా మనం మన
లోపల ఎదిగి మంచివారము
అవుతామని బోధించారు.
సేవ చేస్తున్నా మనే
విషయం మరచిపోయే
వరకు సేవ చేయండి.
తెలుగులో గానీ, ఇంగ్లీషులో గానీ
అనర్గళంగా మాట్లాడే వాక్పటిమ
కలిగిన మాస్టర్ ఇ.కె. విశ్వవిజ్ఞానఖని
వంటివారు. ప్రపంచమందలి
పవిత్రగ్రంథముల బోధనలను
సమన్వయము చేసి ప్రసంగించేవారు.
జ్ఞానమునకు భారతీయము లేదా పాశ్చాత్యము
అనే భేదమేమీ ఉండదు. సత్యాన్ని అన్వేషించే
వారు ప్రపంచంలోని ధర్మగ్రంథాలను పరిశీలించి
అధ్యయనం చేయాలి. అప్పుడు సత్యం ఒక్కటే
అని, శాశ్వతమైనదని గ్రహించగలరు.
రామాయణము, భారతము, భాగవతము
వంటి ధర్మగ్రంథాలకు మాస్టర్ ఇ.కె. లోతైన
అర్థాలను వెల్లడించారు.
భగవద్గీత ఒక అలౌకికమైన దేవగానం. ఇది శాశ్వత
సత్యాన్ని చేరుకోవడానికి 18 తాళం చెవులు కలిగిన
గ్రంథం. భగవానుడు మానవజాతికి నేరుగా
ఉపదేశించిన గ్రంథమిది. ఇది ఆత్మ సంబంధమైన
పురోగతిని కోరుకునే వారికి ఒక దిక్సూచి.


ఆయన ధర్మగ్రంథాల లోతులనేకాక తన అనుచరులకు ఆధ్యాత్మిక జ్యోతిషశాస్త్రం, శబ్దం, రంగు, సంఖ్య, సాంకేతికత శాస్త్రం, తంత్రము, మంత్రము వంటివి, అలానే మధ్యప్రాచ్య శాస్త్రమైన రమల వంటి శాస్త్రాలను కూడా బోధించారు.





వారు ప్రేమతో, ఎంతో సహనంతో బోధించారు. తన జీవనశైలితో, భగవద్గీతలోని విధానాన్ని దైనందిన జీవితంలో అచరించగలమని నిరూపించారు. తనను అనుసరించిన వారికి ఆధ్యాత్మిక జీవనానికి సామాజిక-ఆర్థిక ప్రాతిపదికను అందించారు.




ఆయన భారతీయ గ్రంథములతో పాటు వేదాలు, హీబ్రూ, మయా నాగరికతల జ్ఞానము, బైబిల్, జెండ్ వెస్టా వంటి గ్రంథాలలోని విజ్ఞానాన్ని సమన్వయం చేసి వేలాది శిష్యుల జీవితాలను ఆధ్యాత్మిక పురోగతి దిశగా మళ్ళించారు.




అనేక కుటుంబాలు వారి బోధనలచే ఆకర్షించబడి వారు సూచించిన జీవన విధానాన్ని స్వీకరించాయి. వారికి తల్లి, తండ్రి, మార్గదర్శి, గురువు, స్నేహితుడు, రక్షకుడు అన్నీ మాస్టరు గారే.



తన ప్రేమతో మాస్టరు గారు అందరి బంధువయ్యారు. ఆర్థిక, ఆరోగ్య, విద్య, కుటుంబ సమస్యలు వంటి ఏ విషయాలలోనైనా ఈ కుటుంబముల వారికి మాస్టరు గారే దారి చూపే ఇంటి పెద్దదిక్కు. వీటన్నింటిలో వారిని ఎల్లప్పుడూ వెలుగు మార్గం వైపు నడిపించారు.



మాస్టరు గారికి ప్రతి విషయంలోనూ సంపూర్ణ సహకారమును అందించినవారు మాస్టరు గారి ధర్మపత్ని. అనుయాయులను అందరినీ తల్లిగా ఆదరించి, ఆత్మీయమైన స్నేహంతో దగ్గరకు తీసుకున్న ఆమెను అందరూ ఆప్యాయంగా "అక్కయ్య గారు" సంబోధించేవారు.

వారికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. భగవాన్ అనంతాచార్యుల వారి వద్ద మాస్టరుగారు ఏ విధంగా పెరిగారో వీరు కూడా మాస్టరు గారి వద్ద అలానే శిక్షణపొంది పెరిగారు. మాస్టరుగారి అడుగుజాడలను అనుసరించి, వేదాలు, ఉపనిషత్తులు, హోమియోపతి, ఆర్ష విజ్ఞానం, జ్యోతిష్యం మొదలైన వాటిని అధ్యయనం చేసి మాస్టరు యోగమార్గంలో జ్ఞానాన్ని పరివ్యాప్తి చేస్తున్నారు.



తాను అనుసరించిన ఆధ్యాత్మిక మార్గాన్ని పరివ్యాప్తి చేయడానికి జగద్గురువు మైత్రేయుల నామాంకితముగా 1971 నవంబరులో **జగద్గురు పీఠమును** స్థాపించారు.






**జగద్గురు పీఠం ఆశయములు**


- ఆధ్యాత్మిక విద్యద్వారా మానవులలో ప్రజ్ఞా వికాసం కలిగించడం.
- విద్య, వైద్య, ఆర్థిక విధానముల ద్వారా సేవా సహకారములు అందించడం.
- సత్య దర్శనమునకై సిద్ధమైన వారికి ఆధ్యాతిక శాస్త్ర విజ్ఞానమును ఆచరణాత్మకముగా ప్రసాదించడం.
- జాతి, మత, కుల, లింగ వివక్ష లేకుండ ఆధ్యాత్మిక విద్యను ఉపదేశించడం.


ప్రబోధము, స్వస్థత రంగములలో ఆయన సేవల ఆవశ్యకత ఎంతగానో పెరగటంతో మాస్టరుగారు తన ఉద్యోగానికి రాజీనామా చేసి మానవాళికి సేవ చేసే ఉత్తమ లక్ష్యంతో ముందుకు సాగారు.

మాస్టరుగారి జ్ఞాన బోధలకు ప్రభావితులైన శ్రీ ఆల్బర్ట్ శశి విశాఖపట్టణమును అనేకసార్లు సందర్శించారు. విదేశములకు వచ్చి తమ బృందములకు కూడా ఈ విజ్ఞానాన్ని బోధించవలసినదిగా పదేపదే మాస్టర్ గారిని అభ్యర్థించేవారు.





వారి ఆహ్వానాన్ని మన్నించి పవిత్ర ప్రాక్ పశ్చిమ సమన్వయ యజ్ఞంలో భాగంగా, మాస్టర్ ఇ.కె. 22 ఏప్రిల్ 1972న మొదటిసారిగా బెల్జియంకు ప్రయాణించారు. ఈ 2 నెలల పర్యటనలో స్విట్జర్లాండ్, ఇటలీ, ఫ్రాన్స్, హాలండ్ దేశాలలో జ్ఞానము, జ్యోతిష్యము, పునర్జన్మ, ధ్యానం, మానవ విజ్ఞానము, భగవద్గీత వంటి వివిధ అంశాలపై ఉపన్యాసాలు, సదస్సులను నిర్వహించారు.





చాలా మంది దివ్యజ్ఞాన సమాజం సభ్యులు, శ్రీ ఆల్బర్ట్ శశి అనుయాయులు ఆ సదస్సులలో పాల్గొని యోగ మార్గం, ఆధ్యాత్మిక విషయాలపై సందేహములకు సమాధానములు పొందారు.




వారి బోధనలు ఒకేసారి ఫ్రెంచ్, జర్మన్ భాషలలోకి అనువదించబడగా శ్రోతలు, ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యేవారు. మాస్టరు ఇ.కె. గారి చిరునవ్వు అయస్కాంత తరంగాలను వ్యాపింపజేయగా, బోధిస్తున్నప్పుడు వారి చూపులు ప్రకాశవంతంగా శ్రోతలను ఆనంద స్థితిలోకి తీసుకు పోయేవి.



వారిలో చాలామంది మేడం బ్లావెట్స్కీ, జ్వాలాకూల్ మహర్షి రచనలను చదువుకున్నారు. మాస్టర్ ఇ.కె., తన సమన్వయ విధానంతో దివ్యజ్ఞానమును ఆచరణాత్మకంగా అర్థం చేసుకోవడానికి తేలికైన మార్గమును అందించారు. మాస్టర్ గారి బోధలు, జీవన విధానము, సంభాషణలను చూసిన వీరందరూ, పరమగురు పరంపర భౌతిక కక్ష్యలో ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా తెలుసుకోగలిగారు.





మాస్టర్ గారితో సన్నిహితమైన ప్రతి ఒక్కరూ, వారితో, వారి మార్గంతో బలమైన అనుబంధాన్ని పెనవేసుకున్నారు. వారి నుండి వచ్చే బోధనలను అధ్యయనం చేసి, వారి మార్గదర్శకత్వం కోసం ఉత్తరములు, టెలిఫోన్ ద్వారా సంప్రదింపులు చేసేవారు.




పాశ్చాత్యుల అభ్యర్థన మేరకు, మాస్టర్ గారు 1972- 1983 సంవత్సరముల మధ్య 7 మార్లు ప్రాక్-పశ్చిమ సమన్వయ యాత్ర చేశారు.

సత్యాన్వేషకులకై మాస్టరుగారి నుండి 80 కి పైగా రచనలు వెలువడ్డాయి. భాగవత రహస్య ప్రకాశం, వేదసూక్తములకు వ్యాఖ్యానాలు, జ్యోతిష్యం, హోమియో, శ్రీకృష్ణుని జీవితంపై నవలలు, పతంజలి యోగసూత్రాలు మొదలైన ఎన్నో విషయములపై లోతైన అవగాహనను అందించారు. వారి రచనలు ప్రపంచ భాషల్లో అనువదించబడి, ఆత్మజ్ఞానము పొందుటలో సహాయపడుతున్నాయి.








ధనికులు, పేదవారు, విదేశీయులు, పల్లె జనులు అన్న తారతమ్యం లేకుండా ఆర్తితో, జిజ్ఞాసతో ఎక్కడకు పిలిచినా అక్కడకు వెళ్ళి మార్గదర్శనం చేసేవారు. అలా అనంతపురం, హైదరాబాదు, రాజమండ్రి, చెన్నపట్నం, గుంటూరు వంటి నగరాలే కాక పాడేరు, పాకలపాడు వంటి గ్రామాల్లో కూడా చైతన్య దీప్తి కలిగించారు.



తనను అనుసరించేవారు తమ కాళ్ళపై తాము నిలబడాలి అని యువకులను ప్రోత్సహించి వారికి స్వయం ఉపాధి ప్రణాళికలు రూపొందించి కుటీర్ ఇండస్ట్రీస్, ఎక్వేరియన్ ప్రింటింగ్ స్కూల్, వాణి ప్రింటర్స్ మొదలైన సంస్థలను ఏర్పరిచి జీవనాధారం కల్పించారు.




మాస్టరు గారిని అనుసరించిన వారిలో ఉద్యోగులు, వ్యాపారులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద పెద్ద సంస్థల అధిపతులు, ప్రభుత్వాధికారులు మొదలైనవారు ఎందరో ఉండేవారు. వారందరూ తమ తమ విధులను సక్రమంగా, సేవాదృక్పథంతో నిర్వర్తించేలా వారిని సత్ప్రయోజకులుగా సంఘ సేవకులుగా తీర్చిదిద్దారు.





మంచిపనిని ఆచరించుట కన్నా చేయించుటకు ఎక్కువ సామర్థ్యము కావలెను. ఆచరించనిచో చేయించు సామర్థ్యము కలుగదు.

విద్య, వైద్యం వ్యాపార వస్తువులైపోయి ప్రమాణాలు దిగజారిపోవడం గమనించి మాస్టరుగారు ఆదర్శవంతమైన విద్యా ప్రణాళికతో ఇల్లే పిల్లలకు మొదటి విద్యాలయమని, తల్లిదండ్రులు పిల్లలకు నేర్పవలసిన విద్యాబుద్ధులు, సంస్కారమును, వికాసమును కలిగించేవిగా ఉండాలని సంకల్పించి జనకులము, బాలభాను విద్యాలయం మున్నగునవి ప్రారంభించారు.





మాస్టర్ ఇ.కె. ఒక సంఘ సంస్కర్త. స్వచ్ఛమైన సంకల్పం మాత్రమే ప్రధానమని జాతి, కుల, మతాలకు అతీతంగా అందరికీ షోడశోపచార పూజ, హోమము, అభిషేకము వంటివి నేర్పి వారిచే చేయించారు. అన్ని వర్గాల వారికీ గురుపూజా వేడుకలలో అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం మొదలైన సంస్కారములను, క్రతువులను నిర్వర్తించి అనుయాయులకు దారి చూపారు.





రోగార్తులకు భౌతిక మానసిక ఆరోగ్యమును ప్రసాదించడానికి నిస్వార్థముగా వైద్య సేవ చేయుడానికి, సామాన్యులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని ఉచిత హోమియో వైద్యాలయాలను నెలకొల్పారు. ఈ నాటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వందలాది మాస్టర్ హోమియో వైద్యాలయాలు వేలాదిమందికి అవసరమైన ఉచిత సేవలు అందిస్తున్నాయి.




ఎవరికి వారుగా కాకుండా, అందరూ కలిసి ఒకరికి ఒకరు సహాయపడుతూ బృందజీవనం చేయటంలో నిజమైన సాధన, ఆనందం ఉన్నాయి అని శ్రీ కృష్ణుడు ఆచరించి చూపిన బృందావన ప్రణాళికను రుచి చూపించడానికి గురుపూజా మహోత్సవములు నిర్వహించేవారు. కొన్ని వందల మందికి వసతి, భోజనం ఏర్పాట్లు, గురుపూజా వేదిక, పూలమాలికలు అల్లడం మొదలయినవి చేస్తున్న కార్యకర్తలను చూసి స్ఫూర్తి పొంది ఎంతోమంది తాము తమకు చేతనైనది చేయసాగారు.




మాస్టర్ ఇ.కె. అనేక శిష్యులకు వేదాలు, యోగము, హోమియోపతి, జ్యోతిష్యశాస్త్రం, సంస్కృతం, యోగాసనాలు, ప్రపంచ ధర్మగ్రంథాలు మొదలైన వాటిపై శిక్షణ ఇచ్చారు.





వారి స్ఫూర్తితో అనేక కేంద్రాలు స్థాపింపబడి ధ్యానము, స్వాధ్యాయము, ఇతరులకు సేవ అనే సూత్రాల ఆధారముగా యోగమార్గ పరివ్యాప్తి చేస్తూ ఉన్నాయి.





మాస్టరు గారు శకునము, ప్రశ్న, హస్తసాముద్రికము, వాస్తు మొదలైన విద్యల యందు నిష్ణాతులు. ప్రాచ్య పాశ్చాత్యుల హోరా శాస్త్రములను సమన్వయించి మాస్టరు గారు మూడు దశాబ్దాలకు పైగా వందలాది విద్యార్థులకు బోధించారు.
జ్యోతిష్యమును కర్తవ్య నిర్వహణకు, సద్వినియోగ ప్రయోజనమునకు మార్గదర్శిగా ఎలా అధ్యయనం చేయవచ్చో నేర్పారు. ఎవరినైనా ఒకసారి చూసిన వెంటనే, వారి భూత భవిష్యత్తులను క్షణాల్లో గ్రహించగలిగే వారు. కొందరు అనుయాయుల అభ్యర్థన మేరకు, జాతకాన్ని అనుసరించి పరిష్కారం సూచించేవారు.

మాస్టరు గారు చేస్తున్న గొప్ప గొప్ప కార్యక్రమములు చూసి కొందరు ఆయన చెప్పిన మార్గం పై దృష్టి పెట్టక మానవమాత్రులు ఇటువంటివి చెయ్యలేరు, మీరు దైవాంశ సంభూతులు, కారణ జన్ములు అని భావిస్తూ ఉంటే..





1976 లో మాస్టర్ గారి జన్మదిన స్వర్ణ జయంతి ఉత్సవం దేశ విదేశాల నుండి వచ్చిన ఎందరో అనుచరులతో ఎంతో వైభవంగా నిర్వహింపబడినది.







మాస్టరుగారు ఒక వినయవంతుడైన కుమారుడు, ఆప్యాయతలు పంచే సోదరుడు, ప్రేమతత్త్వం మూర్తీభవించిన జీవిత భాగస్వామి, ఆదర్శవంతుడైన తండ్రి, ఆచరణతో స్ఫూర్తినిచ్చి దారి చూపే గురువు, మాతృ ప్రేమతో లక్షలాది ప్రజానీకానికి సేవచేసిన ధన్వంతరి, యుగ ప్రబోధకుడు, అన్ని కాలాలకు ప్రవక్త.



1984 ఫిబ్రవరిలో మోతుగూడెం అనే మారుమూల అటవీ ప్రాంతంలో ఒక నెలపాటు యోగశిక్షణా తరగతులను మాస్టర్ ఇ.కె. నిర్వహించారు. శిక్షణాతరగతుల చివరి వారంలో, మాస్టర్ గారితో పాటు మరికొందరు సోదరులకు మలేరియా విషజ్వరం సోకింది.



మలేరియా జ్వరం తీవ్రమై ఆరోగ్యం విషమించి మాస్టర్ ఇ.కె. 17 మార్చి 1984న ఫాల్గుణ పౌర్ణమి రోజున తన భౌతిక కాయాన్ని విడిచిపెట్టారు. 30 సంవత్సరాల పాటు నిర్విరామంగా, అలుపెరుగకుండా బోధన, వైద్యం, యోగము, రచన, దివ్య ప్రణాళికకు అనుగుణంగా ప్రజల జీవితాలను రూపొందించడంలో సాగిన వారి జీవనం సాధకులకు ప్రచోదనం కలిగిస్తూ వారి రచనల ద్వారా సాన్నిధ్యం కలిగిస్తూనే ఉన్నది.



భుక్తి ముక్తి ప్రదాతేన తస్మై శ్రీగురవే నమః



నేను ధ్యానమునందు మీకు అందుబాటులో ఉండగలను. నేను ఎచ్చట ఉన్ననూ అవసరమని నాకు తోచినయెడల నా దర్శనము లభించుట సత్యము. నా యందు సమస్తము అర్పణ చేసినవారికి అది ఎల్లప్పుడూ కలుగుచున్న అనుభవం.

నా ఫొటో వద్ద కూర్చొని మనస్సుతో చెప్పినచో కావలసిన సదుపాయము, సమాధానము లభించును.

- శ్రీమాన్ కులపతి. ఎక్కిరాల కృష్ణమాచార్య
(ప్రేమలేఖలు గ్రంథం నుండి)

# ఆలోచించు, ప్రతిస్పందించు: కథల నుండి పాఠాలు

కథలు కేవలం వినోదానికి పరిమితమయ్యేలా కాకుండా లోతైన అవగాహన అందించాలనే ఉద్దేశ్యంతో కథలోని ముఖ్యమైన విలువలపై దృష్టి పెడుతూ ప్రశ్నలు, సృజనాత్మక కార్యకలాపాలను ఇక్కడ జోడిస్తున్నాము. ఆసక్తి కలిగిన చిన్నారులు స్నేహితులు లేదా తమ కుటుంబ సభ్యులతో కథాంశాలను చర్చించటం ద్వారా కథతో వ్యక్తిగతంగా సంబంధం పెట్టుకోవచ్చు, మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు. అర్థం కాని విషయాలను అడిగి తెలుసుకోవచ్చు. ఈ విధంగా ఆచరణకు వీలుగా అనుభవంగా మార్చడానికి ఇది ఒక చిన్ని ప్రయత్నం.

ఈ క్రింద ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

1. దివ్యజ్ఞానం అంటే ఏమిటి? .

........................................................................................................ (పేజీ 7)

2. సత్యాన్వేషకులందరికీ క్రమశిక్షణకై ఇచ్చిన మూడు ప్రాథమిక సూత్రాలు ఏమిటి?

........................................................................................................ (పేజీ 12)

3. వేటి ద్వారా మనం లోపల ఎదిగి మంచివారం అవుతాము?

........................................................................................................ (పేజీ 18)

4. మంచి పనులు జరగాలంటే కిటుకు ఏమిటి?

........................................................................................................ (పేజీ 22)

5. ఖాళీలను పూరింపుము.

మంచిపనిని _____ కన్నా _____ కు ఎక్కువ సామర్థ్యము కావలెను. _____________ కలుగదు.

........................................................................................................ (పేజీ 26)

గురుపూజలలో పాల్గొనటం వల్ల మనం ఏమేమి నేర్చుకోవచ్చుఅన్న అంశంపై క్లుప్తంగా (6 వాక్యాలను మించకుండా) మీ స్వంత వాక్యాలలో వివరణ ఇవ్వండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

ఈ పుస్తకంలో మీరు అర్థం చేసుకోలేకపోయిన లేదా స్పష్టత కావాలసిన అంశాలు ఉంటే, మీ ప్రశ్నలు లేదా సూచనలను దయచేసి ఈ ఈ-మెయిల్ కు పంపవచ్చు: **storybooks.feedback@gmail.com**

# మాస్టర్ ఇ.కె.


జీవితంలోని ప్రతి నడకలో దైవత్వాన్ని ప్రదర్శించిన నవీన యుగ ప్రవక్త మాస్టర్ ఇ.కె. ఆలోచన, ఆచరణ, మాట - ఈ మూడింటి ద్వారా తాను నమ్మిన మార్గంలో నడిచి ఎంతమందికో స్ఫూర్తి గా నిలిచి దారి చూపించిన వారు.


యోగము, వైద్యము, జ్ఞానము నేర్పి, మంచి బాటను, క్రమశిక్షణను అనుయాయులకు అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారు.

ప్రాక్-పశ్చిమముల మధ్య ఆధ్యాత్మిక వారధిగా నిలిచిన దివ్యజ్ఞానమును అందించటానికి ఎన్నో రచనలు చేసిన మహనీయులు. ప్రేమతత్త్వంతో ప్రతి వారిపై ఒక చెరగని ముద్ర వేసిన మాస్టర్ ఇ.కె. జీవితం, వారి బోధనలు పరిచయం చేస్తుంది ఈ చిన్ని పుస్తకం.

---

## ఈ సిరీస్‌లోని ఇతర పుస్తకాలు




దీ వరల్డ్ టీచర్ ట్రస్ట్ - గ్లోబల్, స్విట్జర్లాండ్.